చోడవరం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

- పునరావాస చర్యలు వేగవంతం చేయాల్సిందిగా ఆదేశాలు

విశాలాంధ్ర-చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరంలో "మొంథా" తుఫాను ప్రభావంతో ముంపునకు గురైన ప్రాంతాల్లో జిల్లా విజయకృష్ణ బుధవారం పర్యటించారు. తుఫాను ప్రభావంతో చోటుచేసుకున్న భారీ వర్షాలు, గాలుల కారణంగా ... తుఫాను అనంతర పరిణామాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బుధవారం చోడవరం మండలంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలు పునరావాస శిబిరాలను పరిశీలించారు. స్థానిక ద్వారకానగర్, బాలాజీ నగర్, రెల్లి వీధి ప్రాంతాలను సందర్శించి, ముంపునకు గురైన ప్రభావిత ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడారు. వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకొని, తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు జలమయం అవ్వకుండా శాశ్వత పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి సూచిస్తామని తెలిపారు. ప్రజలకు తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, ఆహార పంపిణీ వంటి చర్యలు త్వరితగతిన చ చేపట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల్లో సరిపడ మౌలిక సదుపాయాలు కల్పించి, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట ప్రత్యేతహసీల్దార్ రామారావు, ఎంపీడీవో ఆంజనేయులు పంచాయితీ ఈ.ఓ. శ్రీనివాసరావు, ఎం.పీ.పీ గాడి కాసమ్మ, సర్పంచ్ బండి నూకాలమ్మ, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైవాడ జలాశయం నీటిమట్టం పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర-దేవరాపల్లి: మొంథా తుఫాను దాటికి రైవాడ రిజర్వా యర్ లోకి అధిక నీరు వచ్చి చేరడం తో ఇన్ ఫ్లో మరియు ఔట్ ఫ్లో నీ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మాడుగుల నియోజకవర్గ ఎమెల్యే బండారు సత్యానా రాయణ మూర్తి రైవాడ జలాశయం సందర్శిం చారు. ఈ సందర్శన లో భాగంగా మొంథా తుఫాన్ గురించి అధికారులతో సమీక్ష నిర్వహించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. జలాశయం నీటిమట్టం 114.మీటర్లకు చేరుకోవడం వలన మండల అధికారులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైవాడ జలాశయం ఆధునీకరణ కు చేపట్టాల్సిన పనులకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కలెక్టర్ కు వివరించారు.అధికారులకు లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి అయ్యే ప్రాంతాల గ్రామాల పట్ల రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్ డివో, ఇరిగేషన్ ఈఈ,డిఇ, మండల అధికారులు, మాజీ ఎమ్ పి పి కిలవర్తి భాస్కరరావు,రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రినాయుడు, మండల కూటమి నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

బల్క్ డ్రగ్స్ వ్యతిరేకంగా

కొనసాగుతున్న మత్స్యకారుల నిరసన

విశాలాంధ్ర-నక్కపల్లి: వర్షాన్ని కూడా లెక్కచేయకుండా బల్క్ డ్రగ్ వ్యతిరేకంగా మత్స్యకారులు బుధవారం నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేకంగా 46 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయడం వల్ల గాలి నీరు కలుషితం అవుతాయని ఇటువంటి పార్కుల వల్ల మత్స్యకారుల మనుగడ కనుమరుగు అవుతుందని దీనివలన మచ్చ సంపద నాశనం అవుతుందని బల్క్ డ్రగ్ పార్క్ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని అప్పటివరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని ఎంతటి ప్రాణ త్యాగానికైనా సిద్ధమని మత్స్యకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి బాబ్జి మత్స్యకార నాయకులు తాతాజీ రమణ స్వామి కోదండ తదితరులు పాల్గొన్నారు.

ముంపునకు గురైన పొలాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కె.వి రమణమూర్తి.

విశాలాంధ్ర-సబ్బవరం: ముంతా తుఫాన్ ప్రభావంతో ముంపునకు గురైన పొలాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కె.వి రమణమూర్తి తెలియజేశారు. మండలంలోని అసకపల్లి, పైడివాడ అగ్రహారం గ్రామాలలో నీట మునిగిన వరి పంట పొలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 204 ఎంఎం వర్షపాతం నమోదైనది ,ఈ పరిస్థితుల్లో ముంపునకు గురైన పొలాలలో నీటిని తక్షణం బయటికి తొలగించాలని తెలియజేశారు. మండలంలో చాలాచోట్ల వరి వంట పొట్ట దశలో ఉన్నందున నష్టం తక్కువగానే ఉంటుందని తెలియజేశారు .వర్షం తగ్గిన వెంటనే తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉన్నందున వరి పంట పై %ౌతీశీజూఱఅశీఖఓశీఝవ 200 మి.లీ. ఒక ఎకరాకు చొప్పున పిచికారి చేయాలి లేదా కార్బన్డిజం రెండు గ్రాములు ఒక లీటర్ కు చొప్పున ఎకరాకు సరిపడా మందు ద్రావణం తయారుచేసుకొని పిచికారి చేయాలని సూచించారు.. ముంపుకు గురైన పొలాల లో ఎకరాకు బూస్టర్ దోసగా 15 కేజీలు యూరియా 20 కేజీలు పొటాషి చొప్పున వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్. రాజకుమార్ , ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండంపూడి, పీవీ పద్మావతి శాస్త్రవేత్త , అనకాపల్లి సబ్ డివిజన్ ఏడిఏ సిహెచ్ .సుబ్రహ్మణ్యం స్థానిక వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ, ఏఈఓ బాలరాజు, వివిఏ అలేఖ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా బిక్షాటన చేసుకుంటూ బతికే ఒక అనాధ మహిళ చనిపోయింది. అనాధ మృతదేహానికి ఎం.కోడూరు గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రటరీ డి.ప్రసాద్, వీఆర్వో బద్దు నాగరాజు సమక్షంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు పోతిన అర్జునరావు, కలిమి శివ, ఉగ్గిన సత్తిబాబు, మజ్జి చిన్న సహకారంతో మృతి చెందిన అనాధ మహిళకు స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో గ్రామస్తులు యువకులు చేసిన మంచి పనికి అభినందించారు.

తీవ్ర వర్షానికి కూలిన పెంకుటిల్లు

విశాలాంధ్ర-కోటవురట్ల : మొంథా తుఫానుకు అపార నష్టం: గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో అపార నష్టం జరిగింది. లోతట్టు ప్రాంతంలో ఉన్న వరి పంట నీట మునిగింది. సరుగుడు తోటలు నీట మునిగి రైతుకు అపార నష్టం మిగిల్చేయి. కైలాసపట్నం ఆర్ అండ్ బి రోడ్ వద్ద ఉన్న పెద్ద వ ృక్షం నేలమట్టమయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలకు ప్రజలు ఇంటికి పరిమితం కావడంతో నిత్యవసర సరుకులు తెచ్చుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కైలాసపట్నం పాములవాక తదితర గ్రామాల్లో తాటాకు ఇల్లు పెంకుటిల్లు పై కప్పులు ఊడిపోయి శిథిల అవస్థకు చేరుకున్నాయి. వరాహనది ఉప్పొంగి ప్రవహిస్తున్నది. వరాహనదన అనుకోనున్న పంట పొలాలు కోతకు గురై తీవ్ర నష్టం వాటిల్లింది. చెట్లు పడిపోవడంతో విద్యుత్తుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలువురిని కోటవురట్ల ప్రభుత్వ హైస్కూల్లో పునరావాసా కేంద్రానికి తరలించారు. వారికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తహసిల్దార్ తిరుమల బాబు, ఎంపీడీవో చంద్రశేఖర్ అధికార యంత్రంగాన్నీ అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

రైవాడ జలాశయం నుండి 12వేల క్యూసెక్కుల నీరు విడుదల

విశాలాంధ్ర-దేవరాపల్లి: మొంధ తుఫాన్ వలన బారిగా కురుస్తున్న వర్షపు నీరు రైవాడ జలాశయంలోకి చేరడంతో గరిష్ఠ నీటి మట్టం బుధవారం ఉదయం కు 114.00మీ, ఉండటంతో జలాశయం లోనకి వస్తున్న వరద నీరు(ఇన్ఫ్లో) సుమారు 12000 క్యూసెక్కులు గా వచ్చి చేరడం వలన జలాశయం స్పిల్వే ద్వారా మూడు గేట్లు తెరచి 12000 క్యూసెక్కులు నీటిని జలాశయం నుండి శారదా నది లోకి వరద నీరు విడిచిపెట్టడం జరుగుతుంది. కనుక రైవాడ జలాశయం దిగువనున్న నదీ పరివాహక ప్రాంతం గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండలని మండల అధికారులు తెలియజేశారు.

రోలుగుంట: పునరావాస కేంద్రంలో 151 మందికి సేవలు

విశాలాంధ్ర-రోలుగుంట: మొంథా తుఫాన్ ప్రభావంతో రోలుగుంట మండల శరభవరం ఎంపీపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు అధికారులు అవసరమైన అన్ని సౌకర్యాలు అందిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం గుడ్లు, కూర, సాంబారుతో భోజనం, ఉదయం 151 మందికి అల్పాహారం అందించారు. పిల్లలకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వసతి, తాగునీరు, ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులో ఉంచినట్లు మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, ఎంపీడీవో నాగేశ్వరరావు, కేంద్ర ఇంఛార్జ్ ఎంఈఓ జాను ప్రసాద్ తెలిపారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని కుటుంబాలను కూడా పునరావాసానికి తరలించే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. లోసింగి, పాత లోసింగి, కొత్త లోసింగి, పెదగరువు, పిత్రుగెడ్డ గ్రామాలకు చెందిన 151 మంది గిరిజనులు ప్రస్తుతం కేంద్రంలో ఆశ్రయం పొందుతున్నారు. బాధితుల పరిస్థితిని పరిశీలించిన అధికారులు అవసరమైన సహాయ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు చంద్ర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల సంభవించకుండా రక్షణ చర్యలు

చొరవ చూపిన నాతవరం ఎస్సై

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం మండలం గన్నవరం మెట్ట దరి వెదుర్లగడ్డ వద్ద ప్రమాదాలు సంభవించకుండా రోడ్డుకు ఇరువైపులా రక్షణగా కర్రలతో కంచె నిర్మించి, దానికి రేడియం టేపులను పోలీస్ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోడ్డు గుండా నర్సీపట్నం తుని ప్రాంతాలను కలుపుతూ అనేక వాహనాలు నిత్యం వెళుతుంటాయి. దీనిపై పలు వాహనదారులు మాట్లాడుతూ ప్రజల భద్రతపై చొరవ తీసుకున్న నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై. తారకేశ్వరావును అభినందించారు.

నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర-నబ్బవరం: మొంథా తుఫాను ప్రభావం వల్ల మండలంలో నీటి మునిగిన పరిసర ప్రాంతాలను బుధవారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పర్యటన చేసి పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో కలిసి మండలంలోని టెక్కలి పాలెం, సబ్బవరంబి గుల్లేపల్లి ప్రధాన రహదారి, ఆదిరెడ్డి పాలెం వద్ద గల బొర్రమ్మ గెడ్డ క్యాజు-వే, వినగాడి -మొగలిపురం రోడ్డులో వరి పొలాల్లోంచి రోడ్డు పైగా ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించి అక్కడ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 17 గ్రామాల కు పైగా రహదారి సౌకర్యం కలిగిన సబ్బవరం బిగుల్లేపల్లి రహదారిపై "క్యాజ్ విచే"పై పొంగి ప్రవహించడంతో రెండు రోజులుగా ఈ రహదారిని అధికారులు మూసేశారు. బుధవారం తుఫాను తీరాన్ని తాకడంతో, వర్షాలు తగు మొఖం పెట్టాయి. దీంతో అధికారులు అంతా అపరిమాతమై, తుఫాను కారణంగా దెబ్బతిన్న రోడ్లు, సాగునీటి చెరువుల, గెడ్డలు, వరి వంట నష్టం, పూరిల్లులు, కచ్చా ఇండ్లు కు జరిగిన నష్టాన్ని త్వరగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ పర్యటనలో అధికారులు తాసిల్దార్ బి .చిన్న కృష్ణ, ఎంపీడీవో బి పద్మజ, మండల ఇంజనీరింగ్ అధికారి, పి.హరిణి, రోడ్లు భవనాల శాఖ, సీఐ రామచంద్ర రావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు కర్రీ కనకరాజు , రాష్ట్ర కనీస వేతనాల సంఘం డైరెక్టర్ బలిరెడ్డి.అప్పారావు , రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందల వెంకటరమణ , సీనియర్ నాయకులు గొర్లి కుమార స్వామి, బంతి కోళ్ల పద్మ,కోటన అప్పారావు , ఎంపీటీసీ బైలపూడి దేముడు బాబు,సింగంపల్లి శ్రీనివాసరావు , రోమాల చంద్రశేఖర్ , కిల్లి వెంకట సత్తి , మంగరాజు , సేనాపతి సోమశేఖర్ , రాపర్తి కిషోర్ , రావర్తి కృష్ణమోహన్ , నేటిపల్లి మహేష్ మండలం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉధృతంగా వరహానది

దిగువ ప్రాంతాలను అప్రమత్తం చేసిన ఇరిగేషన్ అధికారులు

పలుచోట్ల బలహీనంగా గట్లు

విశాలాంధ్ర-యస్.రాయవరం: తుఫాన్ ప్రభావంతో వరాహ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. మొంథా తుఫాన్ తీరం దాట దంతో ఎగువ ప్రాంతాలైన నర్సీపట్నం కోటవురట్ల రోలు గుంట తదితర మండలాల్లో భారీ వర్షం కురవడంతో వరహా నదిలోకి వరద ప్రవాహం పెరిగింది. మండలంలోని దార్లపూడి సమీపంలో ఉన్న మినీ బ్యారేజ్ పైనుంచి నిండుగా వరదనీరు ప్రవాహం జరగడంతో దిగువ ప్రాంతాలైన సోముదేవుపల్లి, పెనుగొల్లు ,ధర్మవరం ,వమ్మవరం తదితర గ్రామాలను ప్రజలను ఇరిగేషన్ అధికారులు అప్రమత్తం చేశారు వరద ఉధృతంగా ఉండడంతో తహసిల్దార్ జె. రమేష్ బాబు ,ఇరిగేషన్ ఏఈ అమీనా బాను గట్టులు బలహీనంగా ఉన్న ప్రాంతాల పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలు పై చర్చించారు. సోముదేవుపల్లి వద్ద గట్టు కోతకు గురి కావడంతో ఆ దారి గుండా ఎవరూ వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టారు. వమ్మవరం సమీపంలో ఉన్న కొరుప్రోలు గ్రోయిన్ వద్ద గట్టు బలహీనంగా ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

మినీ బ్యారేజ్ పైనుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వరాహనది

తుఫాన్ ప్రభావంతో నీలిబంద గిరిజనుల కష్టాలు

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ పరిధిలోని నీలిబంద గ్రామానికి చెందిన పీవీటీజీ కొందు ఆదివాసీ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో వర్షాలు విస్తారంగా కురవడంతో గ్రామంలోని గుడిసెల్లో నీరు కారి పలు కుటుంబాలు నానా కష్టాలు పడుతున్నాయి కొండశిఖర ప్రాంతంలో నివసిస్తున్న కారణంగా రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రోజువారీ పనులకైనా వెళ్ళాలంటే బయటి ప్రపంచంతో అనుసంధానం దాదాపు తెగిపోయిందని బాధితులు వేదన వ్యక్తం చేశారు. వర్షాల ప్రభావం వల్ల పలువురు కుటుంబాలు పాడైపోతున్న గుడిసెల్లో జీవనాన్ని కొనసాగించాల్సి వస్తోంది. వర్షం మొదలైతే ఇంట్లోనే నీళ్లు పోటెత్తి, పిల్లలు, పెద్దలు నిద్రపట్టని పరిస్థితి నెలకొంటోందని తెలిపారు. కనీసం రక్షణ కోసం వాడుకునే రేకులు, ప్లాస్టిక్ షీట్లు కూడా లేవని వాపోయారు. అత్యవసర సహాయం అందకపోవడంతో గిరిజనులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, స్థానిక అధికారులు తమ సమస్యలు పరిశీలించి వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. తుఫాన్ కారణంగా లోటుపాట్లు మరింత పెరిగిన ఈ గ్రామానికి రవాణా, ఆరోగ్య సదుపాయాలు, నివాస పునర్నిర్మాణం వంటి ప్రాథమిక అవసరాలు అత్యవసరమని గిరిజనులు వీడియో ద్వారా విజ్ఞప్తి చేశారు. వర్షాల ప్రభావంతో ఆహార పదార్థాల సమీకరణ కూడా కష్టతరమవుతుండగా, జ్వరాలు, జలుబు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికుల ఆందోళన. మొన్నటి వరకు మౌలిక సౌకర్యాల కోసం మాత్రమే పోరాడిన ఈ గిరిజన కుటుంబాలు ఇప్పుడు ప్రాణ రక్షణ కోసం ప్రభుత్వ సహాయాన్ని ఎదురు చూస్తున్నాయి. వర్షాలతో నష్టపోయిన గిరిజన గూడెళ్లను పరిశీలించి తక్షణం సహాయం అందించాలని గిరిజన సంఘాలు, గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

ఎగిసి పడుతున్న అలలు

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలం లోని సముద్ర తీర ప్రాంతాలమైన రేవు పోలవరం బంగారమ్మ పాలెం గ్రామాల్లో సముద్రము అల్లకల్లోలంగా ఉండడంతో కెరటాలు ఎగిసివడు తున్నాయి. తుఫాన్ తీరం దాటడంతో సముద్రము మరింత అల్లకల్లోలంగా మారుతూ పెద్ద పెద్ద కెరటాలతో ముందుకు రావడం జరుగుతుంది దీంతో సముద్ర తీరం వద్దకు ఎవరో వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు స్థానిక ఎస్సై ఏ .విభూషణ్ రావు సముద్రతీరాలని పరిశీలించారు స్థానిక మత్స్యకారులకు పలు సూచనలు చేయడం జరిగింది.

వర్షం నీరు వెళ్లే మార్గం లేక ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర-పాయకరావుపేట : గత నాలుగు రోజులుగా తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణంలోని లక్ష్మీ నగర్ లోతట్టు ప్రాంతం కాకపోయినప్పటికీ నీట మునిగింది. వర్షం నీరు వెళ్లే మార్గం లేక రోజుల తరబడి నిలిచిన నీరు విష సర్పాలతో ఆ ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ కాలనీ నుంచి నీరు వెళ్లే మార్గం మూసుకుపోవడంతో వర్షపు నీరు రోజుల తరబడి ఎక్కడికక్కడ నిలిచిపోయింది. రోజుల తరబడి నీరు నిలిచిపోవడం వల్ల దోమలు మరింత వ ృద్ధి చెందుతున్నాయని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వర్షం నీరు కాలనీ నుంచి బయటికి వెళ్లేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజల కోరుతున్నారు.

నీటమునిగిన పంటపొలాలను పరిశీలించిన పీలా

విశాలాంధ్ర-కశింకోట: మండలం లోని, ఏనుగుతుని, గోబ్బురు, జోగారావు పేట, పేరాంటాల పాలెం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించినలి -రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు లిపీలా గోవింద సత్యనారాయణ మొంథా తుపాన్ వల్ల నీట మునిగిన పంట పొలాలను కశింకోట మండల టీడీపీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, మరియు కశింకోట మండల టీడీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు., పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ నీ కోరారు. ముందుగా ఏనుగు తుని గ్రామంలో పర్యటించిన ఆయన నష్టపోయిన పంటలను నమోదు చేయాలనీ రెవెన్యూ వ్యవసాయ అధికారులను సూచించారు. అనంతరం గోబ్బురు గ్రామంలో తుఫాన్ కారణంగా కొండచరియలు వీరగడంతో దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి, వారికీ వెంటనే నిత్యావసర వస్తువులు ఇవ్వాలని కశింకోటం తాసిల్దార్ ని సూచించారు.అనంతరం జోగారావు పేట గ్రామంలోని తుఫాన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించి, గ్రామంలోని అంటువ్యాధులు ప్రభలకుండా పారిశుధ్య పనులు చేయాలనీ పంచాయతీ మరియు మెడికల్ సిబ్బందిని ఆదేశించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాలప్రకారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సహాయక చర్యలలో స్వచ్ఛందగా పాల్గొన్నాలని కోరారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం రాగానే మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో 2 కోట్లతో కశింకోట మండలంలో పంట కాలువలలో పూడికతీత మరియు మారమ్మత్తులు చేశామని దీనితో పంట నష్టాన్ని తగ్గించామని అన్నారు.ముఖ్యంగా శారదా నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉగ్గిన రమణ మూర్తి, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, మజ్జి నిరంజన్ కుమార్, వేగి గోపి కృష్ణ, కలగా సోమేశ్వర రావు, గొంతిన చిరంజీవి, ఒమ్మి సత్యనారాయణ, సతీష్,రమణ రావు, తదితరులు పాల్గొ,న్నారు.

ఈదురుగాలులతో నేలకొరిగిన వృక్షాలు

విశాలాంధ్ర-కె. కోటపాడు : మండలం లోని వలు గ్రామాల్లో బుధవారం ఈదురుగాలులతో వృక్షాలు నేలకొరిగి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. చౌడువాడ వెంకన్నపాలెం రోడ్డులో మద్దాల వారి కల్లాల వద్ద భారీ మర్రిచెట్టు ఎల్ టి విద్యుత్ లైన్ పై పడటంతో విద్యుత్తుకు అంతరాయం కలిగింది. విద్యుత్ ఏఈ చంద్రశేఖర్ తన సిబ్బందితో హుటాహుటిని వచ్చి చెట్ల కొమ్మలు తొలగించి విద్యుత్తును పునరుద్ధరించారు. కే కోటపాడు నుండి పెందుర్తి రోడ్డు పెట్రోల్ బంకు వద్ద రోడ్డుకు ఇరుపక్కల చెట్లు పడిపోవడంతో విశాఖపట్నం నుండి వచ్చిన ఆర్టీసీ బస్సులు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలిగింది. పంచాయతీ అధికారులు అక్కడికి చేరుకుని చెట్లను తొలగించారు. భారీ వర్షాలకు చంద్రయ్యపేట వద్ద కల్వర్టు ధ్వంసం కావడంతో మాజీ ఎంపీపీ సబ్బవరపు రామనాయుడు పరిశీలించి అధికారులకు సమాచారం అందించారు. తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు రోజులుగా జాగ్రత్తలు తీసుకోవడంతో మండలంలో ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు.

నేలకొరిగిన తమలపాకు తోటలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: తుఫాను కారణంగా గత నాలుగు రోజులుగా ఈదురు గాలులతో కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో తమలపాకు తోటలు నేలకొరిగాయి. మండలంలో వరిపంటతో పాటు తమలపాకును కూడా ప్రధాన పంటగా రైతు సాగు చేస్తున్నారు. మండలంలోని సత్యవరం, మాసాహెబ్ పేట, పెద్ద రామభద్రపురం గ్రామాలలో రైతులు తమలపాకు పంటను పండిస్తున్నారు. అయితే కురిసిన ఈదురుగాలతో కూడిన వర్షాలకు పంట అంతా నేలకు ఒరిగిపోయింది. ప్రస్తుతం పంటకు నష్టం జరగకపోయినా, ఐదు రోజుల అనంతరం పంట కుళ్ళి పోతుందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. తమలపాకు పంట నష్టం పై అధికారులు పరిశీలించారు. అలాగే నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో రెండు ఇళ్లు పాక్షికంగా దెబ్బతినగా, నామవరంలో రైతుకు చెందిన పశువుల పాక కూలిపోయింది. పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, శ్రీరాంపురం శివారు కొత్తూరులో చెట్లు నేల కులాయి.

కోతకు గురైన భోగాపురం ఏటిగట్టు ...

విశాలాంధ్ర-చోదవరం రూరల్ : మండలంలోని భోగాపురం గ్రామం గుండా ప్రవహిస్తున్న పెద్దేరు ఉధృతికి ఏటిగట్టు కోతకు గురవు తుందని గ్రామస్తులు, రైతాంగం ఆందోళన చెందుతున్నారు. మెంతా తుఫాను కారణంగా భారీ వర్షాలు నది ఉధృతికి గట్టు కోతకు గురవుతుందన్నారు బోగాపురం నుండి చాకివల్లి, పిఎస్ పేట, రామజోగిపాలెం, బంగారం పాలెం రైతాంగం కల్లాలకు ఏటిగట్టు మీదనే వెళుతుంటారు. తుఫాను ఉధృతికి ఏటిగట్టు కోతకు గురవుతుండడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు ఏటిగట్టు పటిష్టానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రైతాంగం కోరుతున్నారు.

ముంపు ప్రాంత బాధితులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టణంలోని చాకలిపేట, తోకల వారి వీధి ప్రాంతాలలో ముంపు ప్రాంత బాధితులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, పెదిరెడ్డి శ్రీను, పల్లా విలియం కేరి, మజ్జూరి నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్, గొల్లవల్లి నాగు, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని పైడివాడ అగ్రహారం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి అశోక్ కుమార్ మెరుగైన చికిత్స కోసం రూ. 55,000 సీఎం సహాయ నిధి నుండి మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవెర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి ఆదేశాల మేరకు పైడివాడ అగ్రహారం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు,పిఎసిఎస్ డైరెక్టర్ బొబ్బరీ కన్నారావు ఆధ్వర్యంలో అక్కిరెడ్డి అశోక్ కుమార్ కి బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ రూ.55000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సియద్ర లక్షణరావు, పాల అధ్యక్షులు అట్ట ఆచ్చిబాబు, అక్కరెడ్డి ఛిన్న నాయుడు, అక్కిరెడ్డి సోమేశ్వరరావు, సియాద్రి నాన్నజీ, బొబ్బరీ మహేశ్ పాల్గొన్నారు.

రాయితీపై పశుగ్రాసం పంపిణీ



విశాలాంధ్ర-పాయకరావుపేట: మోంథా తుఫాన్ కారణంగా పశుగ్రాసం కొరత ఏర్పడడంతో ప్రభుత్వం రాయితీపై పశుగ్రాసం అందజేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపు ప్రదీప్ తెలిపారు. మండలంలోని పెంటకోట, పాల్మాన్ పేట, రాజవరం, వెంకటనగరం సముద్ర తీర ప్రాంత రైతులు పశు గ్రాసం లేక ఇబ్బంది పడుతున్నారని, వారి కోసం 50 కిలోల రూ.1,100 విలువ చెసే పశు గ్రాశాన్ని రూ.555 ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి నాగేశ్వరరావు, కలిగట్ల శ్రీను, త్రిపర్ణ సత్యనారాయణ, కలిగట్ల మూలస్వామి, పశు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.